
# కెనాల్ కాలువలో పిచ్చి మొక్కల తొలగింపు

## - రావూరు గ్రామ పంట పొలాలకు నీళ్ల సరఫరా






వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఫీడర్ ఛానల్ (కెనాల్ కాలువ) లో చెట్లు, పిచ్చి మొక్కలను శనివారం తొలగించారు. ఏకుగా పెరిగిన పిచ్చి మొక్కల కారణంగా దిగువన ఉన్న రావూరు గ్రామంలోని పంట పొలాలకు నీళ్లు అందడం లేదని రైతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా రైతులకు నీరు అందించాలని ఎమ్మెల్యే ఫీడర్ ఛానల్ పరిశీలించి, జెసిబి సహాయంతో చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి, దిగువ గ్రామానికి నీరు అందించే విధంగా కృషి చేశారు. ల్యాబర్తి, రావూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే నాగరాజుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్యపడ్డదు, అపోహలకు పోవద్దన్నారు. రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి, రైతులను రాజును చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. 3 పంటలకు నీళ్లు అందించాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్రంలో ఎలాగైతే పనిచేస్తున్నారో అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గ రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ జిల్లా సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీబీ, సహకార సంఘాల పదవి కాలం పొడగించిన ప్రభుత్వం

## - కృతజ్ఞతలు తెలిపిన డిసిసిబి చైర్మన్లు

హైదరాబాద్/ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): డీసీసీబీ, సహకార సంఘాల పదవి కాలం 6 నెలలు పొడిగించిన సందర్భంగా హైదరాబాద్ లో ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ లను శనివారం డిసిసిబి చైర్మెన్లతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్లు సత్తయ్య, రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బోజా రెడ్డి, వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.



# ఉన్నత లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు





## -డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి.

రాయపర్తి/ఫిబ్రవరి15(జర్నలిస్ట్ వార్త): ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డిఆర్డిఓ పిడి కౌసల్యాదేవి శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ఏర్పాటుచేసిన స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య లభిస్తుందని అన్నారు. స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ప్రణాళికాబద్ధంగా ఏ విధంగా మాలుచుకోవాలో విపులీకరించారు. స్ఫూర్తి కార్యక్రమములో పరీక్షలు అంటే భయం లేకుండా సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో చదవాలని, సంపూర్ణ బాధ్యతలు కలిగిన పౌరునిగా ఎదగాలని సమయపాలన పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా చదువుతూ ఉన్నత స్థానాలే లక్ష్యంగా ఇష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సరిత, సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు మల్లారెడ్డి,రావుల భాస్కర్ రావు, రావుల నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ స్నేహబావాన్ని అలవర్చు కోవాలి



రాయపర్తి/ ఫిబ్రవరి15 (జర్నలిస్ట్ వార్త): విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ తో కూడిన స్నేహ బావన్ని అలవార్చు కోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని కొండూరు గ్రామ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై శిక్షణా సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పద్మలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులు ఉన్నతి సాధించడానికి ప్రభుత్వ పాఠశాలల్లోనే సరైన శిక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి, చదివితే ఉన్నత సిఖరాలను చేరుకోవచ్చన్నారు రావుల భాస్కరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు తప్పక అలవర్చుకోవాలన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ లో సరైన నిర్ణయం తీసుకోవడం స్నేహ భావాన్ని పెంపొందించుకోవడం సామాజిక స్పృహ నైతిక విలువలు లక్షణాలు విద్యార్థి సమగ్ర వికాసానికి అత్యవసరం అన్నారు ఈ సమావేశంలో రిటైర్డ్ హెచ్ఎం రావుల భాస్కర్ రావు,ఉపాధ్యాయులు సత్యం,రామ్ రెడ్డి సత్యనారాయణ,రఘు వెంకటరమణ,శ్యాంసుందర్ నాగరాజు,స్వామి, శివకృష్ణ,రాజు, శ్రీదేవి అనిత రాణి,అమరస్వర్ణ, రమా, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాలు శాంతి ప్రేమానురాగాలకి నిలయంలు

**ఘనంగా లూర్ద్దుమాత 28వ మహోత్సవం - ముఖ్య అతిథిగా హాజరైనఖమ్మం పీఠాధిపతులు డి.డి సగిలి ప్రకాష్**

తల్లాడ/ఫిబ్రవరి15(జర్నలిస్ట్ వార్త): దేవాలయాలు శాంతి ప్రేమానురాగాలకి నిలయంలు కావాలని ఖమ్మం పీఠాధిపతులు డి.డి సగిలి ప్రకాష్ అన్నారు. శనివారం తల్లాడ పట్టణంలో జాతీయ రహదారి ప్రక్కనే వెలసిన లూర్ద్దుమత పుణ్యక్షేత్రంలో లూర్ద్దుమాత దేవాలయంలో ప్రతి వేట ఘనంగా ఫిబ్రవరి 13 14 15 నెలలో మూడు రోజులు పాటు మహోత్సవ వేడుకలు జరిగాయి. చివరి పండుగ సమిష్టి దివ్య బలి పూజ కార్యక్రమానికి లూర్ద్దుమాత విచారణ గురువులు ఫాదర్ అజయ్. స్వాగతం పలుకుతూ బిషప్ సగిలి ప్రకాష్ తండ్రి ఆహ్వానించారు. సగిలి ప్రకాష్ చివరి ఆశీర్వాద ప్రార్థన చేసి సగిలి ప్రకాష్ తండ్రిసే నూతనంగా 50 మంది విశ్వాసులకు దివ్యసప్రసాధన స్వీకరించి అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేవాలయం శాంతికి ప్రేమానురాగాలకి నిలయం అని తెలిపారు. లూర్ద్దుమత పుణ్యక్షేత్రం మని వివరించారు. రెవ. ఫాదర్. ముకర ఏలియాస్. నా



గురుత్వ సిల్వర్ జూబ్లీ కృతజ్ఞతగా 34 అడుగుల సిలువ స్వరూప నిర్మాణాన్ని సహకారం చేశారు. బిషప్ సగిలి ప్రకాష్. వెల్లటూరి అమృత్ ఓ. సి.డి ఆంధ్ర తెలంగాణ ప్రొవిషియల్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా మూడు రోజుల నుంచి ఎంతోమంది భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. రెండు రోజులు పాటు మహా అన్నదానాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. చివరగా



ఈ మూడు రోజుల నుంచి సంఘస్తులు భక్తులకు సంఘ పెద్దలకు. మరియా దళం సభ్యులకు. తల్లాడ లో లూర్ద్దు మాత విచారణ గురువులు ఫాదర్ అజయ్. సహాయ గురు ఫాదర్ మరియన్న. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విచారణ నుంచి వచ్చినటువంటి ఫాదర్స్ కమ్యూనిటీ సిస్టర్స్ పంతులుగార్లు సంఘస్తులు భక్తులు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



రాయపర్తి/ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి నివాళులు అర్పించు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్రా మల్లయ్య,మండల నాయకులు పాల శీను, రావుల వెంకటరెడ్డి,చెవు కాశీనాదం, బందపెల్లి బిక్షపతి, ముడిక యాకయ్య, లంకెల ప్రవీణ్ రెడ్డి, మెరుగు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో ఆగని రేషన్ బియ్యం దందా

పెనుబల్లి/ఫిబ్రవరి15(జర్నలిస్ట్ వార్త ) పెనుబల్లి మండల కేంద్రం లో అక్రమంగా తరిలీస్తున్న రేషన్ బియ్యం చాక చక్యం గా పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులుశనివారం పట్టుకొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు ఐషర్ వాహనాలను ద్వారా అక్రమంగా తరీలిస్తున్న రేషన్ బియ్యాన్ని పెనుబల్లి మండలంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆంధ్ర వ్యాపారులు సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీగా రేషన్ బియ్యాన్ని దారి మళ్ళిస్తున్నట్లు సమాచారం పది రోజుల వ్యవదిలోనే పెనుబల్లి మండలంలో బియ్యం వ్యాపారులు, వాహనాలను టాస్క్ పోర్స్ పోలీసులు పట్టుకోవటం విశేషం.



